# భారత ప్రభుత్వము
## సమర్థ ప్రాధికారి (LA) & రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, బద్వేల్ , వై.యస్ .ఆర్ కడప జిల్లా.
## NH చట్టం 1956 లోని సెక్షన్ క్రింద 3(A) ప్రకటన, కొత్త ఢిల్లీ.

**S.O. No.5452 ( E )** జాతీయ రహదారుల చట్టం, 1956 (48 ఆఫ్ 1956) లోని సెక్షను–3ఎ లోని సబ్ సెక్షన్ (1) (ఇందులో ఇక మీదట సదరు చట్టంగా రెఫర్ చేయబడును) ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ కేంద్రం ప్రభుత్వం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని వై .యస్ .ఆర్ కడప జిల్లా జాతీయ రహదారి నెం. 167B కి.మీ. 22.300 నుండి 58.635 (మైదుకూరు నుంచి పోరుమామిళ్ళ సెక్షన్) వరకు 2 లేన్ రోడ్డు నిర్మాణం, నిర్వాహణ యాజమాన్యం కోసము షెడ్యూల్లో ఇవ్వబడిన సంక్షిప్త వివరము గల భూమి ప్రజాప్రయోనార్థం కావలసి వున్నదని సంతృప్తి చెందిన మీదట సదరు అవసరమునకు సదరు భూసేకరణకు తమ ఉద్దేశాన్ని ఇందుమూలంగా ప్రకటిస్తొంది.

సదరు భూమి పై ప్రయోజనం గల ఏ వ్యక్తులైన అధికారిక గెజిట్ లో ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 21 రోజులలోగా సదరు చట్టములోని సెక్షన్ 3సి లోని సబ్ సెక్షన్ (1) క్రింద పైన తెలిపిన అవసరార్థం సదరు భూమి వినియోగానికి అభ్యంతరం తెలియజేయవచ్చును.

సదరు అభ్యంతరము ప్రతి యొక్క దానికి సమర్థ ప్రాదికారి అనగా రెవిన్యూ డివిజనల్ అధికారి, బద్వేల్, వై యస్ ఆర్ కడప జిల్లా ఆంధ్ర ప్రదేశ్ వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయాలి. అందులో కారణాలు పేర్కోనాలి. మరియు స్వయంగా లేదా న్యాయవాది ద్వారా సదరు అభ్యంతరాలను విచారించెందుకు అభ్యంతరం చేసిన వ్యక్తికి అవకాశం కల్పిస్తారు మరియు సదరు అభ్యంతరాలను విచారించిన మీదట తదుపరి విచారణ జరిపి సమర్థ ప్రాధికారి అవసరమని భావిస్తే ఉత్తర్వు ద్వారా అభ్యంతరాలను అనుమతిస్తూ లేదా నిరాకరిస్తూ ఉత్తర్వు జారీ చేస్తారు.

సదరు చట్టము లోని సెక్షన్ 3సి లోని సబ్ సెక్షన్ (2)క్రింద సమర్థ ప్రాధికారిచే జారీ చేయబడిన ఏ ఉత్తర్వు అయిన తుదిగా ఉండును . ఈ ప్రకటన కింద కవర్ చేయబడిన భూమి ప్లాన్ మరియు భూమి ఇతర వివరాలు సమర్థ ప్రాధికారి యొక్క పైన తెలిపిన కార్యాలయం లో లభ్యమవుతాయి మరియు ఆసక్తి గల వ్యక్తులు తనిఖీ చేసుకొనవచ్చు.

**షెడ్యూలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ రహదారి నెం. 167B పై భూ సేకరణ

రాష్ట్రం : ఆంధ్రప్రదేశ్ జిల్లా : వై.ఎస్.ఆర్.(కడప)

| క్ర.సం | సర్వే నెంబర్/ ప్లాట్ నెంబర్ | భూమి రకం | భూమిస్వభావం | ఏరియా (స్థానిక యూనిట్‌లో) | ఏరియా (హెక్టార్లలో) |
|---|---|---|---|---|---|
| తాలూకా: బి.మఠం | | | | | |
| గ్రామం : మల్లేపల్లి | | | | | |
| 1 | 152-ఎ1 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 2 | 151-1ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.1199999(ఎకరాలలో) | 0.0485633 |
| 3 | 154-బి1 | గవర్నమెంట్ | డ్రై | 0.2299999(ఎకరాలలో) | 0.0930797 |
| 4 | 156-1ఎ | ప్రైవేట్(పట్టా) | డ్రై | 0.0499999(ఎకరాలలో) | 0.0202347 |
| 5 | 156-2ఎ | ప్రైవేట్(పట్టా) | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 6 | 157-బి1 | ప్రైవేట్ (పట్టా) | డ్రై | 0.0800001(ఎకరాలలో) | 0.0323756 |
| 7 | 158-బి1 | గవర్నమెంట్ | డ్రై | 0.1000001(ఎకరాలలో) | 0.0404695 |
| 8 | 164-ఎ2 | గవర్నమెంట్ | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 9 | 164-బి2 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0400001(ఎకరాలలో) | 0.0161878 |
| 10 | 165-ఎ2 | గవర్నమెంట్ | డ్రై | 0.1100000(ఎకరాలలో) | 0.0445164 |
| 11 | 165-బి2 | గవర్నమెంట్ | పొరంబోకు | 1.3899990(ఎకరాలలో) | 0.5625253 |
| 12 | 166-బి1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 13 | 167-బి2 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 14 | 168-బి1 | గవర్నమెంట్ | డ్రై | 0.0700000(ఎకరాలలో) | 0.0283286 |
| 15 | 182-బి5 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 16 | 189-1ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0400001(ఎకరాలలో) | 0.0161878 |
| 17 | 189-1సి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0499999(ఎకరాలలో) | 0.0202347 |
| 18 | 189-2ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 19 | 189-ఎ2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0499999(ఎకరాలలో) | 0.0202347 |
| 20 | 190-ఎ2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 21 | 190-బి1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0400001(ఎకరాలలో) | 0.0161878 |
| 22 | 192-బి1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0600001(ఎకరాలలో) | 0.0242817 |
| 23 | 193-ఎ2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 24 | 193-బి2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.1399999(ఎకరాలలో) | 0.0566572 |
| 25 | 196-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 26 | 213-ఎ2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0400001(ఎకరాలలో) | 0.0161878 |
| 27 | 213-బి1 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.1100000(ఎకరాలలో) | 0.0445164 |
| 28 | 239-ఎ2 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 29 | 254-ఎ2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 30 | 273-బి2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0700000(ఎకరాలలో) | 0.0283286 |
| 31 | 45/ఎ-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.4899993(ఎకరాలలో) | 0.1983003 |
| 32 | 468-1ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.1500001(ఎకరాలలో) | 0.0607042 |
| 33 | 468-1సి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.1500001(ఎకరాలలో) | 0.0607042 |
| 34 | 468-3 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0800001(ఎకరాలలో) | 0.0323756 |
| 35 | 47/ఎ-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.2200000(ఎకరాలలో) | 0.0890328 |
| 36 | 48/ఎ-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.4300009(ఎకరాలలో) | 0.1740186 |
| 37 | 498-2బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 38 | 498-2సి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 39 | 52-2 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.1300001(ఎకరాలలో) | 0.0526103 |
| 40 | 53/ఎ-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.4400011(ఎకరాలలో) | 0.1780656 |
| 41 | 53/బి-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.8299990(ఎకరాలలో) | 0.3358960 |
| 42 | 54-10ఎ2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0900000(ఎకరాలలో) | 0.0364225 |
| 43 | 54-4ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.1399999(ఎకరాలలో) | 0.0566572 |
| 44 | 54-5ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0700000(ఎకరాలలో) | 0.0283286 |
| 45 | 54-6ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.1000001(ఎకరాలలో) | 0.0404695 |
| 46 | 54-6బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 47 | 54-7ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 48 | 54-7బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0499999(ఎకరాలలో) | 0.0202347 |
| 49 | 54-8బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0900000(ఎకరాలలో) | 0.0364225 |
| 50 | 54/ఎ-10బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.2099999(ఎకరాలలో) | 0.0849858 |
| 51 | 54/ఎ-11బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.4000005(ఎకరాలలో) | 0.1618778 |
| 52 | 54/బి-1ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.4000010(ఎకరాలలో) | 0.1618782 |
| 53 | 54/బి-2ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.2299999(ఎకరాలలో) | 0.0930797 |
| 54 | 54/బి-3ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.2500010(ఎకరాలలో) | 0.1011736 |
| 55 | 54/సి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0400001(ఎకరాలలో) | 0.0161878 |
| 56 | 55-బి1 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0499999(ఎకరాలలో) | 0.0202347 |
| 57 | 55-సి3 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0400001(ఎకరాలలో) | 0.0161878 |
| 58 | 55-సి4 | గవర్నమెంట్ | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 59 | 69-బి1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.2099999(ఎకరాలలో) | 0.0849858 |
| 60 | 70-బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0100000(ఎకరాలలో) | 0.0040469 |
| 61 | 72-ఎ2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 62 | 72-బి1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0900000(ఎకరాలలో) | 0.0364225 |
| 63 | 72-సి2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| గ్రామం : ముదమాల | | | | | |
| 1 | 413/1ఎ | గవర్నమెంట్ | డ్రై | 0.0250001(ఎకరాలలో) | 0.0101174 |
| 2 | 414/1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.1000001(ఎకరాలలో) | 0.0404695 |
| 3 | 415/1 | గవర్నమెంట్ | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 4 | 481/ఎ-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0900000(ఎకరాలలో) | 0.0364225 |
| 5 | 481/బి-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0600001(ఎకరాలలో) | 0.0242817 |
| 6 | 482/ఎ-1బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0800001(ఎకరాలలో) | 0.0323756 |
| 7 | 482/ఎ-2బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.1000001(ఎకరాలలో) | 0.0404695 |
| 8 | 482/బి-1ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0700000(ఎకరాలలో) | 0.0283286 |
| 9 | 482/బి-2ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.1000001(ఎకరాలలో) | 0.0404695 |
| 10 | 485/1 | గవర్నమెంట్ | డ్రై | 0.0050001(ఎకరాలలో) | 0.0020235 |
| 11 | 500/2ఎ | గవర్నమెంట్ | డ్రై | 0.0700000(ఎకరాలలో) | 0.0283286 |
| 12 | 501/ఎ-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0499999(ఎకరాలలో) | 0.0202347 |
| 13 | 501/బి-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 14 | 502/ఎ-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 15 | 502/బి-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.1000001(ఎకరాలలో) | 0.0404695 |
| 16 | 504/ఎ-1 | గవర్నమెంట్ | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 17 | 504/బి-2 | గవర్నమెంట్ | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 18 | 505/ఎ-1 | గవర్నమెంట్ | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 19 | 505/బి-2 | గవర్నమెంట్ | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 20 | 513/బి-2 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 21 | 514/ఎ-1 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 22 | 514/బి-2 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0499999(ఎకరాలలో) | 0.0202347 |
| 23 | 515/ఎ-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 24 | 515/బి-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 25 | 523/ఎ-1 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.2000000(ఎకరాలలో) | 0.0809389 |
| 26 | 527/బి-1 | గవర్నమెంట్ | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 27 | 574/బి-1 | గవర్నమెంట్ | డ్రై | 0.0600001(ఎకరాలలో) | 0.0242817 |
| 28 | 575/ఎ-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0900000(ఎకరాలలో) | 0.0364225 |
| 29 | 575/బి-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.1600000(ఎకరాలలో) | 0.0647511 |
| 30 | 610/ఎ-2బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 31 | 610/బి-1 | గవర్నమెంట్ | డ్రై | 0.0050001(ఎకరాలలో) | 0.0020235 |
| 32 | 613/ఎ-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0400001(ఎకరాలలో) | 0.0161878 |
| 33 | 613/బి-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 34 | 614/ఎ-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0400000(ఎకరాలలో) | 0.0161878 |
| 35 | 614/బి-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 36 | 615/1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 37 | 617/ఎ-2 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 38 | 617/బి-1 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 39 | 618/ఎ-1ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0400001(ఎకరాలలో) | 0.0161878 |
| 40 | 618/బి-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0400001(ఎకరాలలో) | 0.0161878 |
| 41 | 620/ఎ-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0449999(ఎకరాలలో) | 0.0182112 |
| 42 | 620/బి-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0499999(ఎకరాలలో) | 0.0202347 |
| 43 | 621/2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 44 | 622/ఎ-1ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0600001(ఎకరాలలో) | 0.0242817 |
| 45 | 622/బి-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 46 | 624/బి-1ఎ | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0050001(ఎకరాలలో) | 0.0020235 |
| 47 | 624/బి-2ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 48 | 624/బి-3ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 49 | 624/బి-4ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0400001(ఎకరాలలో) | 0.0161878 |
| 50 | 625/ఎ-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 51 | 625/బి-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 52 | 646/ఎ-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.1500001(ఎకరాలలో) | 0.0607042 |
| 53 | 646/బి-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.2899990(ఎకరాలలో) | 0.1173614 |
| 54 | 779-ఎ-1 | గవర్నమెంట్ | డ్రై | 0.1000001(ఎకరాలలో) | 0.0404695 |
| 55 | 779/బి-2 | గవర్నమెంట్ | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 56 | 780/ఎ-2 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 57 | 780/బి-1 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 58 | 781/ఎ-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0800001(ఎకరాలలో) | 0.0323756 |
| 59 | 781/బి-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.1000001(ఎకరాలలో) | 0.0404695 |
| 60 | 782/ఎ-1 | గవర్నమెంట్ | డ్రై | 0.0500000(ఎకరాలలో) | 0.0202347 |
| 61 | 782/బి-2 | గవర్నమెంట్ | డ్రై | 0.0800001(ఎకరాలలో) | 0.0323756 |
| గ్రామము : పాపిరెడ్డిపల్లి | | | | | |
| 1 | 290/ఎ-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.1399999(ఎకరాలలో) | 0.0566572 |
| 2 | 291బి-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.2500010(ఎకరాలలో) | 0.1011736 |
| 3 | 292ఎ-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.2400001(ఎకరాలలో) | 0.0971267 |
| తాలూకా : బి.కోడూరు | | | | | |
| గ్రామము : మున్నెల్లి | | | | | |
| 1 | 14/ఎ | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 2 | 14/బి | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 3 | 301/ఎ | గవర్నమెంట్ | పొరంబోకు | 0.8200013(ఎకరాలలో) | 0.3318495 |
| 4 | 301/బి | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0700000(ఎకరాలలో) | 0.0283286 |
| 5 | 302-28 | గవర్నమెంట్ | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 6 | 302-29 | గవర్నమెంట్ | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 7 | 303/ఎ | ప్రైవేట్(ఇనాం) | డ్రై | 0.0400001(ఎకరాలలో) | 0.0161878 |
| 8 | 303/బి | ప్రైవేట్(ఇనాం) | డ్రై | 0.1399999(ఎకరాలలో) | 0.0566572 |
| 9 | 314/ఎ | గవర్నమెంట్ | డ్రై | 0.1399999(ఎకరాలలో) | 0.0566572 |
| 10 | 314/బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.1000001(ఎకరాలలో) | 0.0404695 |
| 11 | 315/ఎ | గవర్నమెంట్ | డ్రై | 0.2299999(ఎకరాలలో) | 0.0930797 |
| 12 | 315/బి | గవర్నమెంట్ | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 13 | 39/ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0800001(ఎకరాలలో) | 0.0323756 |
| 14 | 39/బి | ప్రైవేట్(ఇనాం) | డ్రై | 0.0600001(ఎకరాలలో) | 0.0242817 |
| 15 | 40-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 16 | 44 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 17 | 45/ఎ-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 18 | 45/ఎ-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 19 | 45/ఎ-3 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 20 | 45/బి-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 21 | 45/బి-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 22 | 45/బి-3 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 23 | 48/ఎ | గవర్నమెంట్ | డ్రై | 0.0400001(ఎకరాలలో) | 0.0161878 |
| 24 | 48/బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 25 | 49/ఎ | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0499999(ఎకరాలలో) | 0.0202347 |
| 26 | 49/బి-1 | ప్రైవేట్(ఇనాం) | డ్రై | 0.0400001(ఎకరాలలో) | 0.0161878 |
| 27 | 49/బి-2 | ప్రైవేట్(ఇనాం) | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 28 | 49/బి-3 | ప్రైవేట్(ఇనాం) | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 29 | 5/ఎ-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0499999(ఎకరాలలో) | 0.0202347 |
| 30 | 5/ఎ-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0400001(ఎకరాలలో) | 0.0161878 |
| 31 | 5/బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0600001(ఎకరాలలో) | 0.0242817 |
| 32 | 50/ఎ | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 33 | 50/బి | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 34 | 51-1 | గవర్నమెంట్ | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 35 | 51-2 | గవర్నమెంట్ | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 36 | 57/ఎ | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 37 | 57/బి | గవర్నమెంట్ | పొరంబోకు | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 38 | 58/ఎ-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 39 | 58/ఎ-2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 40 | 58/బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 41 | 6/ఎ-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 42 | 6/బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 43 | 7/ఎ-1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 44 | 7/బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| తాలూకా : పోరుమామిళ్ళ | | | | | |
| గ్రామము : పులివెందుల | | | | | |
| 1 | 151/2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0700000(ఎకరాలలో) | 0.0283286 |
| గ్రామము : రంగసముద్రం | | | | | |
| 1 | 1200/2 | గవర్నమెంట్ | పొరంబోకు(రస్తా) | 0.1000001(ఎకరాలలో) | 0.0404695 |
| 2 | 122/3 | గవర్నమెంట్ | డ్రై | 0.1600000(ఎకరాలలో) | 0.0647511 |
| 3 | 1244/1బి | ప్రైవేటు (గవర్నమెంట్ పట్టా) | డ్రై | 0.2400001(ఎకరాలలో) | 0.0971267 |
| 4 | 1244/2బి | ప్రైవేటు (జి.పట్టా) | డ్రై | 0.3099993(ఎకరాలలో) | 0.1254553 |
| 5 | 1245/1ఎ | ప్రైవేటు (జి.పట్టా) | డ్రై | 0.1500001(ఎకరాలలో) | 0.0607042 |
| 6 | 1245/2ఎ | ప్రైవేటు (జి.పట్టా) | డ్రై | 0.2700012(ఎకరాలలో) | 0.1092675 |
| 7 | 1245/3ఎ | ప్రైవేటు (జి.పట్టా) | డ్రై | 0.1000001(ఎకరాలలో) | 0.0404695 |
| 8 | 1245/4ఎ | ప్రైవేటు (జి.పట్టా) | డ్రై | 0.1600000(ఎకరాలలో) | 0.0647511 |
| 9 | 1246/1 | ప్రైవేటు (జి.పట్టా) | డ్రై | 0.3199994(ఎకరాలలో) | 0.1295022 |
| 10 | 1248/1బి | ప్రైవేటు (జి.పట్టా) | డ్రై | 0.1399999(ఎకరాలలో) | 0.0566572 |
| 11 | 426/5 | గవర్నమెంట్ | డ్రై | 0.0900000(ఎకరాలలో) | 0.0364225 |
| 12 | 426/6 | గవర్నమెంట్ | డ్రై | 0.4000005(ఎకరాలలో) | 0.1618778 |
| 13 | 438/2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.2400001(ఎకరాలలో) | 0.0971267 |
| 14 | 439/1ఎ2 | గవర్నమెంట్ | డ్రై | 0.3099993(ఎకరాలలో) | 0.1254553 |
| 15 | 439/1బి2 | గవర్నమెంట్ | డ్రై | 0.9400005(ఎకరాలలో) | 0.3804128 |
| 16 | 439/3 | గవర్నమెంట్ | డ్రై | 0.5600003(ఎకరాలలో) | 0.2266289 |
| 17 | 440/1బి2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.5500001(ఎకరాలలో) | 0.2225820 |
| 18 | 440/4 | గవర్నమెంట్ | డ్రై | 0.2400001(ఎకరాలలో) | 0.0971267 |
| 19 | 440/6 | గవర్నమెంట్ | డ్రై | 0.1600000(ఎకరాలలో) | 0.0647511 |
| 20 | 441/3 | గవర్నమెంట్ | డ్రై | 0.6000008(ఎకరాలలో) | 0.2428167 |
| 21 | 442/3 | గవర్నమెంట్ | డ్రై | 0.9000000(ఎకరాలలో) | 0.3642250 |
| 22 | 444/4 | గవర్నమెంట్ | డ్రై | 0.2299999(ఎకరాలలో) | 0.0930797 |
| 23 | 553/2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0400001(ఎకరాలలో) | 0.0161878 |
| 24 | 554/2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.5900007(ఎకరాలలో) | 0.2387697 |
| 25 | 555/2 | గవర్నమెంట్ | పొరంబోకు | 0.1300001(ఎకరాలలో) | 0.0526103 |
| 26 | 556/2 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.3600000(ఎకరాలలో) | 0.1456900 |
| 27 | 558/4 | గవర్నమెంట్ | డ్రై | 0.0200000(ఎకరాలలో) | 0.0080939 |
| 28 | 558/5 | గవర్నమెంట్ | డ్రై | 0.0299999(ఎకరాలలో) | 0.0121408 |
| 29 | 558/6 | గవర్నమెంట్ | డ్రై | 0.2200000(ఎకరాలలో) | 0.0890328 |
| 30 | 582/1బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0100000(ఎకరాలలో) | 0.0040469 |
| 31 | 582/2బి | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.0099999(ఎకరాలలో) | 0.0040469 |
| 32 | 60/6 | గవర్నమెంట్ | డ్రై | 0.2000000(ఎకరాలలో) | 0.0809389 |
| 33 | 613/1 | ప్రైవేటు (పట్టా) | డ్రై | 0.1000001(ఎకరాలలో) | 0.0404695 |
| 34 | 614/2 | ప్రైవేటు (జి.పట్టా) | డ్రై | 0.5400000(ఎకరాలలో) | 0.2185350 |
| 35 | 615/1బి | ప్రైవేటు (జి.పట్టా) | డ్రై | 0.4200008(ఎకరాలలో) | 0.1699717 |
| 36 | 615/2బి | ప్రైవేటు (జి.పట్టా) | డ్రై | 0.2299999(ఎకరాలలో) | 0.0930797 |
| 37 | 620/2 | ప్రైవేటు (జి.పట్టా) | డ్రై | 0.1199999(ఎకరాలలో) | 0.0485633 |



# శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు
## మాధవంలో ప్రత్యేక కౌంటర్

**తిరుమల, నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవాణి ట్రస్ట్‌కు విరాళాలిచ్చి, విఐపి బ్రేక్ దర్శనాలు కోరుకునే భక్తులకు ఆఫ్‌లైన్‌లో టిక్కెట్ల జారీని ఇకపై(నేటి నుంచి)తిరుపతిలోనే అందుబాటులోకి తీసుకువచ్చారు. తిరుపతి శ్రీనివాసంలోని మాధవం విశ్రాంతి గృహంలో ఈ శ్రీవాణి టిక్కెట్లు ప్రత్యేక కౌంటర్లు యూనియన్ బ్యాంకు ఆప్ ఇండియా నిర్వహిస్తుంది. ఈ కౌంటర్లను బుధవారం ఉదయం తిరుపతి జెఇఓ వీరబ్రహ్మం లాంఛనంగా ప్రారంభిం చారు. ఇది వరకు తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో ఈ కౌంటర్లుఉండేవి. అయితే ఆఫ్ లైన్‌లో టిక్కెట్లు కొనుగోలుచేసే భక్తులు తిరుమలకు చేరుకుని అవసరమైన ఆధారాలతో దరఖాస్తుచేసు కుని, గదులు లభించకుంటే ఇబ్బందులు పడు తున్నారు. దీంతో టిటిడి పాలకమండలి, అధికా రులు ఈ శ్రీవాణి బ్రేక్ టిక్కెట్ల కౌంటర్లను తిరుపతి లోని మాధవంకు తరలించారు. ఇక్కడ కౌంటర్ల ద్వారా ఉదయం 8గంటల నుంచి రాత్రి 10గంటల వరకు టిక్కెట్లుజారీచేస్తారు. తిరుమలలో సామాన్య భక్తులకు వసతి ఇబ్బందులు ఎదురవుతున్నాయనే కారణంగా కూడా డిసెంబర్ 1వతేదీ (నేటి)నుంచి ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్ టిక్కెట్లును భక్తులకు తిరుపతి మాధవం విశ్రాంతి నిలయం (శ్రీనివాసం ఆవరణలో ఉన్న)లోనే జారీచేసేలా కౌంటర్లుప్రారంభించారు. గదులు కూడా ఇందులోనే భక్తులకు కేటాయిస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ నాగేశ్వరరావు, యుబిఐ రీజనల్ అధికారి శ్రీరాంప్రసాద్, చీఫ్‌మేనేజర్లు బ్రహ్మయ్య, నగేష్ కుమార్, విజిఓ

# 2024 ఎన్నికల్లో మిషన్
## తెలుగురాష్ట్రాల్లో అన్ని స్థానాల్లో

**తిరుమల, నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** మునుగోడు ఎన్నికల్లో పోటీచేసిన యుగతులసీ పార్టీ 2024 ఎన్నికల్లో మిషన్ 294 నినాదంతో తెలుగురాష్ట్రాల్లోన్ని అన్ని స్థానాల్లో పోటీచేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు కె.శివకుమార్ తెలిపారు. రాజకీయ పార్టీగా సంచలనం సృష్టించబోతున్నామని, అన్ని స్థానాల్లో తమపార్టీ అభ్యర్థులను పోటీకి నిలబెడు తుందని అన్నారు.

# అల్లూరి జిల్లాలో ప్రభుత్వ ఇళ్ల
## జిల్లా పిడి



మర్రిపాలెంలో లబ్దిదారుని వివరాలను అడుగుతున్న జిల్లా పిడి బి.హెచ్.శ్రీనివాస్

**రాజవొమ్మంగి, నవంబరు 30, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో రూ.288 కోట్లు వ్యయంతో 15,969 వై.యస్.ఆర్., పియంఎవై గ్రామీణ్ పథకంలో 2021..22సం.లో భాగంగా ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని గృహ నిర్మాణశాఖ జిల్లా పిడి. బి.హెచ్.శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ మర్రిపాలెం గ్రామంలో పి.యం.ఏవై., వైయస్.ఆర్ గ్రామీణ్ పథకంలో మడకం బాబ్జీదొరఅనే గిరిజనుడు ద్వారా నిర్మించు కుంటున్న ఇంటిని పిడి శ్రీనివాస్, డిఇ యం.వి. నరసింహరావు, ఏఇ చలపతి పరిశీలించారు. ఇంటి నిర్మాణంపై పిడి శ్రీనివాస్ లబ్దిదారుని అడిగి తెలు సుకున్నారు. అనంతరం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో 58 వేల గిరిజన కుటుంబాల వారు ఇంకా ఇళ్ళ కావాలని అర్జీలను చేసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో 15,969 గృహాల్లో 2,500 కుటుంబాల వారు 49 జగనన్న లేఅవుట్‌ల్లో ఇళ్లను నిర్మించుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే 1,000 ఇళ్లననిర్మాణాలకు రూ.15 కోట్లు బిల్లులను సంబందిత లబ్ధిదారుల ఖాతాలో జమచేసినట్లు వెల్లడించారు. గత 2016 సం. నుండి 2020 సం.వరకూ ప్రభుత్వ పథ కంలో ఇళ్ళను నిర్మించుకున్న 4,508 మంది లబ్ధిదారులకు రూ.9 కోట్లు బిల్లులు రావాల్సి ఉంద న్నారు. ఈవిషయాన్ని పాడేరు, రంపచోడవరం ఎమ్మెల్యేలు బాగ్యలక్ష్మి, ధనలక్ష్మిలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారన్నారు. వై.యస్.ఆర్, పియంఎవై గ్రామీణ్ పథకంలో 2021.22సం.లో భాగంగా ఒక్కో ఇంటికి రూ.1.80 లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇదే కాకుండా మహిళా సంఘాల ద్వారా పావలావడ్డీకి రూ.35 వేలు, ఉపాధిహామీ 90 రోజులు పనిదినాలు ద్వారా పెరిగిన ధరలు ప్రకారం

# రాష్ట్రంలో ఎయిడ్స్
## ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్

**సచివాలయం. నవంబర్ 30. ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటైన తరువాత రాష్ట్రంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణకు చేసిన కృషితో ఎయిడ్స్ బారిన పడిన వారి సంఖ్య, మరణిస్తున్న వారి సంఖ్య గణనీయంగా తగ్గిందని ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.యస్.నవీన్ కుమార్ తెలిపారు. దేశంలోనే హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణ అమలులో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచిందన్నారు. 1988 నుండి ప్రపంచ ఆరోగ్య సంస్థ సలహా మేరకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినం పాటిస్తున్నారన్నారు. ఈ సంవత్సరం ఈక్వలైజ్ అనే థీమ్‌ను యుఎన్ ఎఐడిఎస్ ప్రకటించిందన్నారు. ఈ కార్యకలాపాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, అంతర్జా తీయ మరియు జాతీయ సంస్థలు, స్థానిక ఎన్‌జి వోలు భాగస్వాములు అవుతారన్నారు. సాధారణ జనాభాలో హెచ్ఐవీ పాజిటివిటీ 6.74 శాతం (2010-11) నుండి 0.87 శాతం (2022-23)కి తగ్గిందన్నారు.

అలాగే గర్భిణీలలో హెచ్ఐవీ పాజి టివిటీ 0.46 శాతం (2010-11) నుండి 0.05 శాతం (2022-23)కి తగ్గిందన్నారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ 1992 నుండి వివిద ఫేసులలో అనేక కార్యక్రమాలు చెపట్టి హెచ్ఐవీ పరీక్ష కేంద్రాలను, ఎఆర్‌టి మందులు ప్రాథమిక ఆరోగ్య స్థాయి వరకు అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. అదేవిధంగా ఎక్కువమందులు ఇచ్చే స్థాయి నుండి ఒక్క మాత్ర తీసుకునే విధంగా అతి తక్కువ కాలంలో శరీరంలో వైరస్ స్థాయిని తగ్గించే టట్లు చేస్తుందన్నారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారు ఎలాంటి వివక్షకు గురికాకుండా ఉండేందుకు హెచ్ఐవీ, ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యాక్ట్-2017 తీసుకురావడం జరిగిందన్నారు. 2021-2026 యుఎన్ఎఐడిఎస్ లక్ష్యం 95-95-95లో భాగంగా హెచ్ఐవీ పాజిటివితో ఉన్న వారిలో 95 శాతం మందికి వారి స్థితి వారికి

## ఉపాధ్యాయుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామ్యం



**ప్యాపిలి నవంబరు30(ప్రభాతవార్త):** బకాయిలు అడిగిన ఉపాధ్యాయులను అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామిక చర్యని యుటిఎఫ్ నాయకులు అబ్దుల్‌లతీఫ్ అన్నారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ పిఎఫ్, ఏపిజిఎల్ఈ, సరెండర్ లీవ్‌ల బకాయిలను చెల్లించాలని సంవత్సర కాలంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు ధర్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. వివిధ రకాల బకాయిలు చెల్లించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేసినప్పటికి బకాయిలను ఇవ్వలేదన్నారు. చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పే ప్రజాస్వామ్య వాతావరణం లేకపోవడం శోచనీయమని తెలిపారు. ఇచ్చిన హామీలను నేరవేర్చలేక నిర్బంధాలు చేస్తున్న ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో వేలాది మందిని బైండోవర్ చేయడం, రాష్ట్ర నాయకులను దిగ్బంధించి ప్రజాస్వామ్యంగా చేస్తున్న ధర్నాను భగ్నం చేయడం దారుణమని ఖండించారు. ఇప్పటికైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయిలను చెల్లించాలని కోరారు.

## విద్యుత్ వైర్లు తగిలి గడ్డి ట్రాక్టరుకు మంటలు

**నంద్యాల క్రైం, నవంబరు 30, ప్రభాతవార్త:** నంద్యాల త్రీటౌన్ పోలీస్టేషన్ పరిధిలోని రోడ్డుపై బుధవారం గడ్డి ట్రాక్టరుకు విద్యుత్ వైర్లు తగిలి మంటలు లేచాయి. నంద్యాల పొలిమేర నుంచి క్రాంతినగర్‌కు ట్రాక్టరుతో గడ్డి తీసుకెళ్తుండగా ప్రమాదం సంభవించింది. కరెంటు వైర్లు తగలడంతో ట్రాక్టరులోని గడ్డి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. జిల్లా ఎస్పీ కార్యాలయం దగ్గర ఈప్రమాదం సంభవించింది. అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది గడ్డిమంటలను అర్పేందుకు చర్యలు చేపట్టారు. గడ్డి ఖరీదు రూ. 5 వేలు ఉంటుందని రైతు వాపోయారు.

## మీడియాపై అంక్షలు విధించిన వార్తకు స్పందించిన కమిషనరు -ప్రభాతవార్తకు స్పందన

**నంద్యాల, నవంబరు 30, ప్రభాతవార్త:** మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చివరకు ముగించే సమయంలో మున్సిపల్ కమిషనరు చింతారవిచంద్రారెడ్డి అక్రిడేషన్ ఉన్నవారికే కౌన్సిల్ సమావేశాలకు అనుమతి అన్నవార్తకు స్పందిచారు. బుధవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్‌లో చైర్మన్ మాబున్నిసానే ప్రధాన వ్యక్తి అని ఆమెకు అక్రిడేషన్ ఉన్నవారికేనా? లేక సంస్థ జారీచేసిన గుర్తింపుకార్డు? మరోకటా లేక డిఐపిఆర్ఓ జారీచేసిన వివరాల మేరకు పిలువాలనా అనే ప్రశ్న ఉత్పన్నమయిందని పేర్కొన్నారు. మీడియాపై అంక్షలు విధించడానికి నేనేవరిని అంటూ ప్రశ్నించారు. అనంతపురం రీజినల్ డైరెక్టరు అధికారి కూడ దీనిపై వివరణ అడిగారని తెలిపారు. అశ్వథామ అతహాః కుంజరహాః అన్నచందంగా మీరు విన్నారని పేర్కొన్నారు. దీనిపై చైర్మన్ మాబున్నిసాతో చర్చించి ఒకనిర్ణయం తీసుకుంటామని ఇప్పటి వరకు ఎలాంటి అంక్షలు విధించలేదని కమిషనరు పేర్కొన్నారు. ఆ వార్తలో పట్టణ ప్రణాళిక విభాగంలో రూ.10 లక్షల సొమ్ము దుర్వినియోగం అయిందని వచ్చిన అరోపణల్లో అవాస్తవమని టౌన్ ప్లానింగ్ విభాగంలో రూ.7.50 కోట్లు సొమ్ము దుర్వినియోగం అయిందని విజిలెన్స్ కమిటీ కార్యాలయానికి వచ్చి సంబంధిత రికార్డులను తీసుకెళ్లారని, విజిలెన్స్‌ను ప్రశ్నించే హక్కు నాకుంటుందా అంటూ ప్రశ్నించారు. దీనిపై కలెక్టరు కార్యాలయంలో ఫైలు ఉందని వివరణ ఇచ్చారు.

## అండర్ 19 జిల్లా స్థాయి పుట్‌బాల్ క్రీడాకారులు ఎంపిక



**ఎమ్మిగనూరుక్రైం. నవంబర్ 30 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాల మైదనంలో అండర్ 19 జిల్లా స్థాయి పుట్‌బాలో పోటిల్లలో క్రీడాకారులను బుదువారం ఎంపిక చేశారు. ఈ పోటిల్లలో పాల్గోనే వారు జిల్లా స్థాయి నుండి వివిద మండల్ల నుండి క్రీడాకారులు దాదాపు 70మంది వరకు పోటిల్లలో పాల్గోన్నారు. వారిలో 18మంది మెయిన్ ప్లేయర్స్‌గా, నలుగురు స్టాండ్‌బైగా సెలక్షన్స్ జరిపినట్లు అండర్ 19 స్కూల్ గేమ్స్ సెక్రెటరీ పద్మావతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఫిజికల్ డైర్క్టర్స్ చలపతిరావు, చిట్టి ప్రసాద్, నరసప్ప, కిరణ్, సీనియర్ క్రీడాకారులు వార్డు ఇంచార్జులు విశ్వనాథ్ రమేష్, నరసింహులు తదితరులు పాల్గోన్నారు.

## కలెక్టరుగారు....గుళ్లు, బళ్ళ వద్ద వైన్‌షాపులు నిషేధించండి...



**నంద్యాల హాస్పటల్, నవంబరు 30, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని పలుచోట్ల విద్యాలయాలు, దేవాలయాలు ప్రాంతాల్లో మద్యం దుకాణాలున్నాయని వాటి వల్ల పాఠశాలల్లో చదివే చిన్నారులు, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ ప్రాంతాల నుంచి మద్యం దుకాణాలు తీసివేయాలని సిపిఐ నాయకులు కె ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్నలు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో సంపూర్ణ మద్యనిషేదం చేస్తామని ఇపుడు వీధికోక వైన్‌షాపు ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. ఆప్రాంతంలో దేవాలయాలున్నాయా, పాఠశాలలున్నాయా, కళాశాలలున్నాయా, నివాసాలున్నాయా అన్న అలోచన లేకుండా ఎక్కడపడితే అక్కడ వైన్‌షాపులకు పర్మిషన్ ఇవ్వడం వల్ల అసాంఘీక శక్తులకు అవకాశం ఇచ్చినట్లు ఉందని వారు పేర్కొన్నారు. బొమ్మలసత్రం దగ్గర సాయిబాబా దేవాలయం, స్కూల్, కళాశాలలున్నాయని ఈప్రాంతంలో వైన్‌షాపును మరోచోటకు తరలించాలని వారు కోరారు. సమావేశంలో కాలనీవాసులు ఉశేన్‌బి, సువార్తమ్మ, సరోజమ్మ బేబి, విద్యార్థులు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు చేసిందేమీ లేదు

### - సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

**ఆదోని రూరల్,నవంబరు 30,ప్రభాతవార్త :** కేంద్రంలో నరేంద్రమోడీ, రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డిలు రైతులకు చేసిందేమీ లేదని,అధిక వర్షాల వల్ల పంటనష్టపోయిన రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మండిపడ్డారు. బుధవారం పట్టణంలోని స్థానిక మంగళ ఆంజనేయస్వామి దేవాలయం నందు సిపిఐ పట్టణ,మండల సమితి జనరల్ బాడీ సమావేశం సిపిఐ మండల కార్యదర్శి బసాపురం గోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు అలాగే రైతు వ్యతిరేక విధానాలు ఎండగట్టారు. ప్రభుత్వాలు రైతులకు చేసిందేమీ లేదన్నారు. ఈ నెల 5వ తేదీన సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ అనుబంధ సంఘాలతో పెద్దఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 16నుండి 20వ తేదీ వరకు ఆదోని నుండి కర్నూలు వరకు రైతు రక్షణ భేరి పాదయాత్ర జరుగునని



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

ఈ కార్యక్రమానికి కలిసి వచ్చే పార్టీలని కలుపుకుని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు,రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె లక్ష్మారెడ్డి,పట్టణ కార్యదర్శి ఎస్ సుదర్శన్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు టి వీరేష్,కె విజయ్,గోరుకల్లు అంజిత్‌గౌడ్,పట్టణ,మండల ప్రజా సంఘాల నాయకులు విజి ఎల్లప్ప,నరసప్ప,కుమార్ స్వామి,కరెంటు ఈరన్న,బి శివరాములు,ఓబి నాగరాజు,వెంకన్న,ప్రజానాట్య మండలి నాయకుడు ఈరన్న,వివిధ పట్టణ,మండల,గ్రామ శాఖల కార్యదర్శులు,ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరులకు జీవాలను ఆపుకునేందుకు స్థలాలు కేటాయించాలి

**ఓర్వకల్, నవంబర్30, ప్రభాతవార్త ;** శకునాల గొర్రెల కాపరులకు జీవాలు ఆపుకునేందుకు స్థలాలు కేటాయించాలని కర్నూలు ఆర్డీఓ శివప్రసాద్, ఏఓ వేణుగోపాల్‌రావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బి.నాగన్న, సీఐటీయూ నాయకులు జి.శ్రీధర్, రైతుసంఘంనాయకులు చంద్రబాబునాయుడు, మృత్యుంజయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ మాట్లాడుతూ ఓర్వకల్ మండలం శకునాల గ్రామ గొర్ల కాపరులు సోలార్ పరిశ్రమ కోసం భూములను త్యాగం చేశారని, అటువంటి గొర్రెల కాపరులకు జీవాలను ఆపుకునేందుకు స్థలాలు లేవని, తక్షణమే స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే గొర్రెల కాపరులు మేపుకోవడానికి గడ్డి లేక చివరకు తాగడానికి నీరు దొరకక సుదూర ప్రాంతాలు పోవాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సోలార్ పరిశ్రమకు కేటాయించిన భూముల్లో వందలాది ఎకరాలు బీడుగా ఉన్నటువంటి భూములు సోలార్ పరిశ్రమకు



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

కేటాయించడంతో గొర్రెల కాపరులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. శకునాల గ్రామంలో 22 మంది జీవాలను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, అయితే వారికి జీవాలను ఆపుకోవడానికి స్థలాలు లేవని, తక్షణమే అధికారులు స్పందించి జీవాలు ఆపుకునేందుకు స్థలాలు కేటాయించాలని కోరారు. అనంతరం ఆర్డీఓ సి.శివప్రసాద్ స్పందించి శకునాలలో ఉన్న గొర్రెల కాపరులకు స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరులు చాంద్‌బాషా, నాగేశ్వరరావు, పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## గురజాడ సాహిత్యం నేటి తరానికి అదర్శం

### -నేటి యువత దేశభక్తి అనువణువునా పెంచుకోవాలి

**నంద్యాల హాస్పటల్, వంబరు 30, ప్రభాతవార్త:** మహాకవి గురజాడ అప్పారావు దేశంను ప్రేమించుమన్న మంచి అన్నది పెంచుమన్న అన్న నినాదంతో నేటి యువత దేశభక్తిని అనుణవనువుగా పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీరామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గురజాడ అప్పారావు 107వ వర్ధంతి సందర్భంగా సాహితీ స్రవంతి, జన విజ్ఞాన వేదిక ఐద్వా సంస్థల అధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసమూర్తి అధ్యక్షతన గురజాడ రచనలు-దేశభక్తి అనే అంశంపై సదస్సును నిర్వహించారు. మాతృబాష పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.దీవి హైగ్రీవాచారి, డా.వైష్ణవ వెంకటరమణమూర్తి, మహిళా సంఘ అధ్యక్షురాలు నిర్మలా, జిల్లా కార్యదర్శి మాదాల శ్రీనివాసులు, తెలుగు పండింట్ అన్నెం శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు ప్రసంగించారు. వారు మాట్లాడుతూ కన్యాశుల్కం లాంటి నాటకాలు, కవితలు కథానికలు, వ్యాసాల ద్వారా తెలుగు సాహిత్యానికి కృషిచేశారని పేర్కొన్నారు. అధునిక మహిళ చరిత్రను తిరగరాస్తుందని గురజాడ అప్పారావు అనాడే ఊహించి కథలు, కథానికలు రాశారని వివరించారు. రచయిత కొప్పుల ప్రసాద్ రచించిన గురజాడ అప్పారావులో మానవాత వాదం అనే కరపత్ర వాదాన్ని




గురజాడ వర్ధంతి సందరభంగా నిర్వాహకుల ప్రసంగం

అవిష్కరించారు. వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి పుస్తకాలు, ప్రశంస పత్రాలు అందజేశారు. సమావేశంలో సాహితీ వేత్తలు, కార్యదర్శి మాదాల శ్రీనివాసులు, డా.నాగరాజు, రాంమోహన్‌శర్మ, నీలకంఠమాచారి, శేషఫణి, రఫీ,బిఇడి కళాశాల ప్రిన్సిపాల్ బీరం శ్రీనివాసరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ విజయరాణి, శ్రీకాంత్, చంద్రహాసరెడ్డి, గోపాల్, మణిశేఖర్‌రెడ్డి, నాగేంద్రుడు, నరేంద్ర, నీలం వెంకటేశ్వర్లు, కిశోర్, ఉశేన్‌రెడ్డి, మాబాష తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకుల కోసం అమరావతి నుండి ఆలూరు వరకు న్యాయపోరాటానికి సిద్ధం

### - సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు



**ఆదోని,నవంబరు 30,ప్రభాతవార్త :** వాల్మీకుల కోసం అమరావతి నుండి ఆలూరు వరకు న్యాయపోరాటానికి సిద్ధమని సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రధానంగా వాల్మీకులు ఎదుర్కొంటున్న సమస్యలు వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే అంశం,జనాభా దామాశ నిష్పత్తి ప్రకారం వాల్మీకులకు రాజకీయంగా అవకాశాలు కల్పించే అంశంపై పాలక పార్టీలపైన రాజీలేని పోరాటం వాల్మీకులు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ,మండల,జిల్లా స్థాయిలో వాల్మీకులు నిరంతరంగా పాలక పార్టీలకు జెండాలు మోసే విధంగా ఉండకూడదని నిరంతరం తమ జాతి స్వయం శక్తితో పార్టీలకు అతీతంగా ఎదగాలనే ఆలోచనతో 75స్వాతంత్ర్య భారత దేశంలో ప్రాంతీయ విభేదాలు కల్పిస్తున్నటువంటి పార్టీలకు అతీతంగా పోరాటాలు చేస్తూ రిజర్వేషన్లు సాధించుకునే దిశగా అలాగే పార్టీలకు అతీతంగా రాజకీయ శక్తులుగా వాల్మీకులను తయారు చేయడానికి అమరావతి నుండి ఆలూరు వరకు ప్రతి వాల్మీకి గుండెల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. అలాగే ప్రతి మండల స్థాయిలో ప్రతి పోలీస్‌స్టేషన్‌లో వాల్మీకులను రౌడీయిస్టులు,కేడీయిస్టులు మిగతా కేసుల విషయాలు తెలుసుకోవడానికి అమరావతి నుండి ఆలూరు దాకా పోరాటం చేస్తానని తన జాతి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పాలక పార్టీలతో నిరంతరంగా తన పోరాట ఉద్యమం ఆగదన్నారు.

## మద్దికెర సిఐటియు మండల సమావేశం



**మద్దికెర,నవంబరు 30,ప్రభాతవార్త :** మద్దికెర మండల సిఐటియు సమావేశం సిఐటియు మండల కార్యదర్శి రాముడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి జయ నాగేశ్వరరావు పాల్గొని మద్దికెర మండలంలో స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యల గురించి మాట్లాడుతూ వారు నిత్యం ప్రజల ఆరోగ్యం కోసం వారి ఆరోగ్యాలను పణంగా పెట్టి పనిచేస్తున్నారని వారికి సరైన సమయంలో జీతాలు వేయక ఇబ్బందులు పడుతున్నారని కనీస వేతనాలు సుప్రీంకోర్టు చెప్పినట్టుగా రూ.16వేలు కేటాయించాలన్నారు. స్వచ్ఛభారత్ నూతన మద్దికెర మండల కమిటీలో అధ్యక్షుడిగా గువ్వల నాగరాజు,కార్యదర్శి పుష్పావతిలను ఎన్నుకోవడం జరిగింది. స్కూల్‌లోని మధ్యాహ్న భోజనం వారు పడుతున్న సమస్యల గురించి మాట్లాడుతూ స్కూల్ విద్యార్థుల కోసం విద్యార్థుల కోసం ఎంతోకష్టం చేసి చేసివంటలు చేసిన సరైన సమయంలో వారికి డబ్బులు వేయకుండ చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్కూల్‌లో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంఘంలో మండల అధ్యక్షురాలిగా లింగమ్మ,కార్యదర్శిగా హెచ్ ఉమాదేవిలను ఎన్నుకోవడం జరిగింది. స్కూల్‌లోని స్కావెంజర్స్ స్కూల్ మొత్తం పరిశుభ్రంగా ఉంచిన వారి ఉద్యోగులకు భద్రత లేదని వారికి కూడా సకాలంలో జీతాలు వేయడం లేదన్నారు. అలాగే ఈ సమావేశంలో వారి సంఘాల కమిటీలను ఏర్పాటు చేశారు. పై సమస్యలు తీర్చకపోతే సిఐటియు ఆద్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సిఐటియు మండల కార్యదర్శి రాముడు,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్, సిఐటియు మండల సభ్యులు యడవలి రాముడు,వీరేష పాల్గొన్నారు.

## జిఓ నెంబర్ 21న రద్దు చేయాలి - ఏఐటియుసి

**వెల్దుర్తి,నవంబర్30,ప్రభాతవార్త :** ఆటోడ్రైవర్ల జీవన ఉపాధికి భంగం కలిగించే జిఓ నెంబర్ 21ను రద్దు చేయాలని ఏఐటియుసి మండల నాయకులు యేసయ్య,హరిప్రసాద్, మాధవస్వామి తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం వారు ఆటోకార్మికులతో కలిసి ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా నిరసన చేశారు.పోలీసు అధికారులు తమ వాహనాలను సెల్‌ఫోన్‌లో ఫోటోలు తీయడాన్ని నిషేధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం ఇంచార్జ్ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు వారు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏపి ఆటోవర్కర్స యూనియన్ నాయకులు యేసయ్య,హరిప్రసాద్,మాధవస్వామి,గిరిబాబు,ఆంజనేయులు రాకేష్ యల్లమద్ది నాగేంద్ర,రామాంజనేయులు మధు తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి గైబువల్లిని ఆశీర్వదించండి



**వెల్దుర్తి,నవంబర్30,ప్రభాతవార్త :** పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి గైబువల్లిని ఆశీర్వదించాలని ఆయన మిత్రులు నజీర్‌అహ్మద్,వకీంఅక్రం, అహ్మద్‌బాషలు తెలిపారు.ఈ సందర్భంగా వెల్దుర్తి పట్టణంలో బుధవారం వారు ప్రైవేట్ పాఠశాలలు తిరుగుతూ పట్టభద్రులను కలిశారు.యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు, హిందీ సేవాసదన్ మహా విద్యాలయం స్థాపించి ఎందరికో ఉపాధి కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు రౌఫ్,బడేసాహెబ్,నబిరసూల్, చాంద్, జాకీర్,తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ పోయిందా 9121101107కు లింకుపెట్టుకొండి

**నంద్యాల క్రైం, నవంబరు 30, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో అన్ని పోలీస్‌స్టేషన్‌పరిధిలో ఏవరైనా మొబైల్ పోగొట్టుకున్న యేడల 9121101107 అను నంబరుకు లింకు ద్వారా మొబైల్‌ను తిరిగి రికరిచేసి ఇవ్వడం జరుగుతుందని జిల్లా పోలీస్ అధికారి రఘువీర్‌రెడ్డి బుధవారం తెలిపారు. నంబరుకు హాయ్ అని ఒక టిక్కు మెసేజ్‌ను పంపడం వల్ల మీరు ఒక లింకును అటోమెటిక్‌గా రిసివ్‌చేసుకుంటారు. సదరు లింకునందు మీయొక్క సమాచారం, పోలీసులకు వస్తుందని తెలిపారు. మీరు పెట్టిన వివరాలను క్రాస్‌చెక్ చేసుకొని మొబైల్‌ను రికవరీచేయడం జరుగుతుందని తెలిపారు. మొబైల్ పొగొట్టుకున్న బాధితులకు రికవరీచేసి ఇవ్వగలమని తెలిపారు.

## వాల్మీకి విగ్రహం ఏర్పాటుకై రూ.10వేలు విరాళం



**ఆస్పరి,నవంబరు 30,ప్రభాతవార్త :** దేవనకొండ మండలంలోని తెర్నేకల్ గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటుకై ఆస్పరి సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్ రూ.5వేలు,సొసైటీ సిఈఓ దబ్బల అశోక్ రూ.5వేలు విరాళంగా ఇచ్చారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక సొసైటీ కార్యాలయంలో గోవర్ధన్,అశోక్‌ల చేతుల మీదుగా తెర్నేకల్ మాజీ సర్పంచ్ రాజన్న,మల్లికార్జునలకు నగదును అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి విగ్రహప్రతిష్టకు తమవంతుగా సహాయం చేశామన్నారు. వాల్మీకులు ఆర్థికంగా అన్నివిధాలుగా ఎదిగి వాల్మీకి అడుగుజాడల్లో నడవాలన్నారు. వాల్మీకులు ఐక్యమత్యంతో కలిసి గ్రామంలో వాల్మీకి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాటకల్లు శివ,తొగలగల్లు లక్ష్మన్న,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన ఆహ్వానపత్రికలు విడుదల



**పత్తికొండ,నవంబరు 30,ప్రభాతవార్త :** పత్తికొండ డివిజన్ పరిధిలో దేవనకొండ మండలంలోని కుంకనూరు గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన ఆహ్వాన పత్రికలను ఆర్డీఓ మోహన్‌దాస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జైభీమ్ అధ్యక్షులు నాగరాజు,రాయలసీమ అధ్యక్షులు నరసప్ప,జైభీమ్ సాయిరాం,ఎమ్మిగనూరు అధ్యక్షుడు మధుబాబులు మాట్లాడుతూ డిసెంబరు 11న కుంకనూరు గ్రామానికి అతిరథ మహారథులు విచ్చేయనున్నారని కావున ప్రతిఒక్కరు డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని మాలలందరు ఆహ్వానితులేనన్నారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ అధ్యక్షుడు మహానంది,ఆదోని డివిజన్ గౌరవ అధ్యక్షులు రాజోళప్ప,పత్తికొండ అధ్యక్షుడు రమణ,ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ,ఆస్పరి అధ్యక్షుడు సంజయ్,ఆదోని మండల అధ్యక్షుడు నరేష్‌కుమార్,నందవరం అధ్యక్షుడు శ్రీనివాసులు,కుంకనూరు గ్రామ అధ్యక్షులు హనుమంతు పాల్గొన్నారు.

## మహిళలపై వివక్ష వీడుదాం



**దేవనకొండ,నవంబరు 30,ప్రభాతవార్త :** మహిళలపై వివక్ష వీడుదామని ఎంపిడిఓ గౌరీదేవి,ఏపిఎం రమేష్‌లు అన్నారు. బుధవారం స్థానిక మండల సమాఖ్య(వెలుగు కార్యాలయం)లో జెండర్ కార్యక్రమంపై షెడ్యూల్ ప్రకారం అన్ని శాఖలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందరభంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలు, గృహ హింస,మహిళల హక్కుల గురించి వివరించడం జరిగిందన్నారు. అలాగే జెండర్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఓ కృష్ణమూర్తి,తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రఘురామిరెడ్డి,హెచ్‌డిడిసిసి నరసన్న,సిసిలు ప్రభాకర్,మధు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌డిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం




**కర్నూలు న్యూసిటి, నవంబరు 30, ప్రభాతవార్త:** సోషల్ డెమోక్రటిక్ పార్టీ అఫ్ ఇండియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సమావేశం బుధవారం కర్నూలు నగరంలో జరిగింది. ఇందులో వివిధ జిల్లాల కౌన్సిల్ సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు హాఫిస్ అతా4వుల్లా ఖాన్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌ఖాన్ పాల్గొనడం జరిగింది. అధ్యక్షులు జంహీగీర్ బాష,నాసిర్ జలీల్, అబ్దుల్లా వాజిద్ పార్టీ ఇన్‌చార్జీలుగా వారికి ఘనస్వాతం పలికారు. ఈసందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సమావేశంలో కొన్ని తీర్మాణాలు చేయడం జరిగిందన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్‌డిపిఐ బలపరిచిన అభ్యర్థులను పోటీకి సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. 2024 ఎన్నికల్లో తమ అభ్యర్థులను బరిలోకి దించేందుకు తీర్మాణం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన దుల్హన్‌పథకం కేవలం ప్రకటనలకే తప్పా దానిని అమలుచేయడంలో విఫలం అయిందని తీర్మాణించడం జరిగిందన్నారు.విదేశి విద్య కొరకు స్కాలర్‌షిప్ పథకాన్ని మళ్లి అమలుచేయాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు.

## గురజాడ పురస్కారం చాగంటికి తగదు




**ఆదోనిలీగల్, నవంబర్30, ప్రభాతవార్త ;** అభ్యుదయ కవి గురజాడ పురస్కారం చాగంటికి ఇవ్వడం తగదని సాహితీ స్రవంతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల బసప్ప అన్నారు. గురజాడ అప్పారావు 107వ వర్ధంతి సభ స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో జరిగింది. సభకు అధ్యక్షత వహించిన విశ్రాంత తహసీల్దార్ షేక్షావలి మాట్లాడుతూ గురజాడ ముందు చూపు గల దార్శనికుడు అని, కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని సమాజంలోని మూఢ విశ్వాసాల్ని పారద్రోలాడన్నారు. దేశభక్తి గేయం పాఠశాలలో ప్రతిదినం పాడాలని, ఈ సందర్భంగా కవయిత్రి జంగంస్వయంప్రభ అన్నారు. కవి నల్లారెడ్డి గురజాడ సాహిత్యసేవను కొనియాడారు. ఈ సభలో రంగన్న, గాదిలింగప్ప, నారాయణ, సుబ్బన్న, రఘురామ్ పాల్గొన్నారు.

